# శివరేత్రి సంబరం

"అయితే అన్నకు బువ్వెత్త కెల్ల వేందిరా కొండయ్యా?" అని యిసుగుతో అరిసింది కొండయ్య అమ్మ యీస్పెరమ్మ.

"....................."

"నూ పలకవేందిరా గానిగెద్దుకుమల్లే? గొంతు గుంజకబోతుందది కాత్తె మాటిన్రా కొండయ్య సచ్చినోడా?"

"నన్ను కొండకు పంపిత్తానంటే." మాట సల్లగా రానిచ్చాడు కొండయ్య, శివరేత్రి దెగ్గిర కొచ్చుంటాన.

"ఆడే పడిసావు-కొండేందీ, కొండేందిరా మాయిదారి పచ్చీ?"

"నే పాను!"

"యాడికిరా నూ పొందీ?"

"నే బువ్వెత్తికెల్లనే!"

"పొళ్ళు రాల్దన్నా, ఎదవసచ్చినోడా! ఎత్తికెల్లకుంటే యియ్యాల్నీ కేవుండా వుండయి!"

"నన్ను కొండకు పంపిత్తానంటే!"

"కొండేందిరా నీ మొదులారా?"

"కోటయకొండకే!"

"కోటయకొండకీ! ఈడి కేం బుట్టిందమ్మా!"

"నే పావాల్చిందే! సూరాయాళ్ళంతా ఎల్దం లేదమ్మా?"

"ఆ సూరాయిగాడంట్రా - ఆ కబోది పచ్చంట్రా నీకెటు సేరీ-అటనే ఎల్దువులేగానీ, ముంగల బువ్వెత్తుకెల్లూ, అయ్య కేకలేత్తాడూ!"

"అయితే పంపిత్తానంటావా?"

"ఈ ముద్దేందమ్మా నాకూ ఓ సెంప కూడెత్తి కెల్లాల్చిన పనుంటేనూ - మొదులు

నూ లోనికి పా, నీ కతేందో ఆయిన్దేలుత్తాదూ–"

"ఓ అయ్యోవ్, సూడే పడ్తోత్తుందీ– అంటా యిదిలిచ్చుక, లోన ఒల్లు చరిలేక పొందుకునుండ కోటయ్యకాడికి లగెత్తుకెల్లాడు కొండయ్య.

కోటయ్య కిట్టకాలవలో బల్లకట్టు నడుపుతాడు. పెల్లాం, యిద్దరు పెరిగొత్తుండ పిల్లకాయలతో కాపరం కాత్తె సుమారుగా చరిసూసుకుంటా పోతావుంటాడు కోటయ్య. మడిసి గెడ్డపారకుమల్లే సిసలయిన గెట్టిమీన బోతావుండా, కాల్దోసం సెట్టంలో రెన్నాల్నించీ కాయలాన బడ్డాడు రతంలాంటి కోటయ్య కాత్తా.

"అబ్బ, ఏందిరా జాతర సేత్తుండావు కొండయ్యా? దా, యిటొచ్చీడ కూకో" అంటా కొండయ్యను దెగ్గిరికి లాక్కున్నాడు, మంచంలో ఒనుకుతా పడుండ కోటయ్య.

"ఏందయ్యా యీడ్తో పెలయంగా వుంది దినవూఁ! ఆడకూకో ఎట్టుకుంటే ఎట్ట గుదురుద్దీ? నూ లేసిరావేందిరా, అన్నకు బువ్వేత్తుకెల్దువూ?" అంటా తనూ లోనకొచ్చి సేతు లాడిచ్చింది ఈస్పెరమ్మ.

"ఏందే ఆణ్ణి గాబరా బెడ్తావూ? కాత్తె అన్నకు బువ్వెత్తికెల్లరా అంటే ఎత్తికెల్లడంటే?"

"ముంగల యీణ్ణి కోటయకొండకు పంపియిటవేందో యిశారియవేందీ? ఏందోనయ్యా పానాలు శాదేసి తోడ్తుండాడూ!"

"సూడయ్యా ఎట్ట సెప్పుద్దో! పంపియ్యాలంటే మాయ్య పంపీ దనుకుండావా? ఏంయ్యా?"

"వూఁ, పొయ్యావులే పొలుపు దీసుక బాదే ఓళ్ళు–"

"సూడయ్యా!"

"నువ్వుండే మొదులూ – యిప్పట్నుంచీ కొండలేందిరా కొండయ్యా?"

"ఏంయ్యా, ఆల్లంతా పోతం లేదయ్యా కోటయకొండకూ–సూరాయ్, బూసాయ్, ఈరాయ్–మరి–మరామైన–కోడూరిపెబ ఎల్తావుంటే–"

"ఆఁ ఈపిస్కెపిట్ట ఎంటుండాలె గావల్ను మొల్లో గెజ్జెలాడిచ్చుకుంటా."

"సూడయ్యా!"

"నువ్వేందే మద్దెనా – వూఁ–నే దేలుత్తాగా."

"నాకేవిటికిలే!" అనింది ఈస్పెరమ్మ యవారం సప్పున గెహిత్తా.

"పోవద్దంటే అయ్యా?"

"అటనే పోదువులే. యిప్పుడాల్నుంచి గడబిడ ఏవింటిగానీ–"

"కాదయ్యా, ఎల్లుండిమద్దాన్నం కాణ్ణుంచి కోడూరిపెబ ఒచ్చుద్దంటా"

"అట్టానే పంపిత్తే చరిగా! ఆడికి బూకట్టిచ్చి పంపీక అట్ట నిలబడి సూత్తావేందే? నూ ఆణ్ణేం అనమాకూ, ఆడసలు మంచోడుగాదూ! కాత్తె దబ్బున బొయిరాయ్యా పొద్దుబోతుండదీ!"

"యీవజాన దొడుమీ నెత్తికెల్లనూ - అయ్యా! యియ్యాల అన్నతో ఆడే పొండుకోనంటే? అన్న రామన్నాడే అయ్యా."

"అడ నూ దేనికిరా తగలాటానిగ్గాకుంటే? ఒద్దులేయ్యా, యింకోపాలెల్లువు గానీ!"

"బల్తమాశగుంటదే ఆడ, అయ్యియ్యా మాట్టాడుకుంటా పొండుకుంటే!"

"దబ్బున పారా ఎట్టనోగట్టా! సిలిపేసీలు సెయిక కాత్తాడా బద్రం! అన్నను కనిబెట్టి సూడమ్రోయ్"

"ఎల్లుండి మద్దాన్నం పంపియ్యాలమ్మోవ్–"

* * *

నెత్తిన బూవమూటా, సేతిలో ఎదురుకర్రా, మొల్లో గెజ్జలాడించుకుంటా, కాలవగెట్టు మైలు పైసిల్కు పయానానికి వుసారుగా పదాలొదులుకుంటా, కూత్తె లెక్క కొండ య్యొచ్చేతలికి, **పొరిగింటి** ఆదిలచ్చి బుంగ సంకనెట్టుక, పూరెలపల బాయికాడికి నీల కొత్తా కొండయకు **జతబడ్డది**, కొప్పు నిగడిచ్చుకుంటా.

"హు! యాడికి బయిలెల్లినా పొద్దెదురేం దంటా!" అనికాత్తె గట్టిగా అనుకుండాడు కొండయ్య, కాలుసాగిత్తా.

"మసగసూపులోళ్ళకు మరింకెట్టుంటదీ!" మరి కాత్తె ఇసురుగా అనుకుండది ఆదిలచ్చి, కొండయ్యెంటనే నీలకుబోతా.

"పిస్కెపిట్ట పుఁయ్ పుఁయ్!"

"సాల్లే సంబడం! ఎందుకయ్యా అట్ట నోరు జారుద్దీ?"

"పొద్దుటాల నన్నెక్కిరిత్తివే!"

"ఎప్పుడయ్యా?"

"ఎప్పుడా! బజన్సెక్కల్తో మా దూ ణ్ణాడిత్తుంటే, దడికాణ్ణుంచి ఎక్కిరీలా."

"ఆట్ని కూడా ఎంట–తెచ్చుకోబొయ్యా?"

"ఆఁ, నీకు పెల్లి సెయ్యాలనీ!"

"ఆడే వొచ్చుద్ది - పెల్లిమా టెత్తావంటే!"

"నే కోటయకొండ కెల్తున్నాగా!"

"..............."

"మాయ్య నన్ను సూరా యాళ్లతో కొండకు పంపిత్తానన్నాడుగా!"

"ఒట్టిదేలే!"

"వుప్పుడే గదమ్మా నే అడిగొత్తుండది."

"నిజవఁట్రా?"

"ఎల్లి మాయ్యనడుగూ! కాదంటే అప్పు డనాల్చిందే!

"ఎందుకయ్యా కొండకూ?"

"నే బోతాగా!"

"ఈడ బాగుండకయ్యా ఆడకుబొయ్యేది? మనూర్లో రతం కడ్తారంటా, బాండాయిత్తారంటా, రంకుల్రాటాం ఒచ్చుద్దంటా. చుబ్బయ్య అవ్వాయి సువ్వాయి ల్దెచ్చాడంట్రా-"

"యిట్టాటియి కొండకాడ లచ్చులుంటయి లేయే! గెన గెన గెంటలాడ్తా రంగు రంగు పెబలూ, గులాందుమ్ము ల్లెగుపుతా ఎట్టాటి మనగా డెద్దు లొత్తయ్యనుకుంటా-"

"ఆడ జనం తొక్కిళ్లుబడ్తా ఓరిమీనోరు పడ్తావుంటే పిల్లోళ్ళు సత్తారంట్రా, మా పిన్నావఁ సెప్పిందీ!"

"యియ్యన్నీ నాకు తెల్చులేయే! ఈ కొండయముటా ఎల్లిందంటే ఆడోజనఁ వాగుతారంటే?

'ఒద్దులేరా యీడ మాబాగుంటదీ! మరే, నా కొత్తరెయికా, కొత్తకోకా మామ్మ ఏసుకోమందిగా."

"అర అరా అంటంటే కోటయసావిఁ దిగిరాల్చిందే!"

"యిగమీన ఎక్కిరియనుగా"

"అరఅరా, లెగిసిపోతావుంటే-"

"పానీలేరా-నే ఎల్తుండా-"

"ఎల్లాల్చిందే, అరఅరా-

* * *

పదమ్మీన పదం దులుపుతా, అడుగడుక్కూ ఎగి రెగుర్తా, మొల్లో గెజ్జలు గెల్ గెల్ మంటా, నిమట్టమీన మైల్లెక్కా పయానం జేసి, వుసారుగా కాలవగట్టెక్కాడు కొండయ్య. సీకటి కమ్ముకుండది. తల తలా నచ్చిత్రా ల్నాడిచ్చుకుంటా రయిఁ రయిఁన లగుదోల్తుండది కిట్ట కాలవ, కెరటాల్ని యెడాపెడా యిసుర్తా.

"ఓ అన్నోవ్?" అని కేకేశాడు కొండయ్య.

"ఓ అన్నోవ్?" అనరిశాడు కొండయ్య, బల్లకట్టు మీనోరూ లేకుంటే.

"ఓరి రారా కొండయ్యోవ్!"

"చివయ్యన్నా? యాడ్రా నువూ?"

"ఈమర్రి సెట్టూడల మీన్రోవ్."

"ఆఁ ఏందిరా? ఆడేం జేత్తుండావురా-వూగుతుండావంట్రా? ఆ మబ్బుల్లో!" అంటా సెట్టు కాత్తెడంగొచ్చి నిలబడ్డాడు కొండయ్య, మూట దింపుక యింతగా సూత్తా.

"ఓ ఏడు కొండలా ఎంకట సావాఁ

నీకు నాకూ జోడు అయితే

నల్లగొండా లడ్డవఁయితే

నీలి మొబ్బు నీలు గార్చెరా.

ఓ ఎత్తుకొండలా చుందర నా సావాఁ

నీలిమొబ్బు నీలు గార్చెరా.

"-హూయ్, హోయ్, దూకుతుండా సూస్కో, సూస్కో-"

"చివయ్యన్నోవ్-దడిపీమాకురా సత్తుండానూ! అయ్యబాబో! ఆ డిప్పుడంట్రా వూగేది? ఆడేఁ వుంటయ్యో తెల్చా-"

"ఎహె హెహెహెహే-"

"అట్ట నవ్వమాకరా పీసు పీసు మం టండదీ-"

"కోటయ్యన్నోవ్-ఓ బల్లకట్టుకోటయ్యన్నోవ్? బల్లనిట్రానియ్యయ్యా, దబ్బున దాటాల, పొద్దుబొయిందీ!" అనోమడిసి కంటం, అవకడ గెట్టు మీన్నుంచి కేకేసింది, చుట్టుదుబ్బుల్లో అసలిగ్రహం అగుపీకుండా.

"ఓ రామడ్సీ? ఒత్తుండా ఒత్తుండా నిలబడూ-దార కొండియ్యోవ్" అంటా బల్లకట్టుగొలు సిప్పి తణామంటా బల్లమీనేసి, ఆతలేపుకు బల్లకట్టునొదిలాడు శివయ్య, గెడ సలీసుగా ఏత్తా.

"ఆ కేకేసిం దెవురో!" అనుకుండాడు కొండయ్య, ఎక్కి బల్లకట్టు బద్దెల్ని గెట్టిగా పొట్టుకుంటా.

"ఏవూరన్నోవ్? యిద్దు రుండట్టుందే-ముగ్గురే!" అని యిశారించాడు శివయ్య, బల్లకట్టు దరికి సేరుత్తా.

"మాది మాలపిల్లిలే-ఎక్కవేందే, ఎక్కరా చుబ్బియ్యా-ఆఁ యిగ పోనీ బాబూ. నూ కోటయకొడుకు వెట్టా? ఆ రెవురూ, ఆకూకునుందీ?"

"నాతమ్ముడు కొండయగాదూ! రెన్నాల్నుంచీ అయ్య లెగవక బోతేనూ-"

"ఎట్టెట్టా! పిల్లలు మంచోరే! మీ అయ్య మంచోడు గదూ? కాత్తె ఆయిన మాట్ని లబెట్టండి బాబూ! నే పువాకు అమ్ముకుండే దినాల్లో మామాట మంచుండే దిలే మాయిద్దురికీ! రేత్రికీడే పొందుకుంటా రెట్టా? ఈడ పాకా వుండదికా మరింకేం! పిల్లలు సీకట్లో బద్రవఁయ్యోవ్! సన్నా సెదవ లాల్లీళ్లు సేరి రేత్తుర్లు తుమ్మలుగొట్టి బల్లమీ నేసుకుబోతా వుంటారు, కాత్తె సూసుకోండి! బయివేఁట్టి గానీ, మీ అయ్యుంటే ఎట్ట నయినా అడలుగాదూ! అదెప్పుడో ఓపాలి, ఈడ ఆపాలెం రాతారి బోటు, బొహు బిర్రుగా బర్తీ అయి, బోటేఁవో బోర్లబడి, ఆ ఎక్కిన ఒద దెగ్గిరదెగ్గిర జనంలో, కొంతమంది ఈత్తా, మరి కొంతమందేవోఁ బుటకలేత్తావుంటే-రేత్రి అంత దైర్నం ఎవురి కుంటదయ్యా? ఆమీన మీ అయ్య గాదూ యీదుకుంటా పదిపన్నెండుగుర ఒడ్డుకు లాగిందీ, పొయినాళ్లు పోంగా! పార్దలిటుంటే బల్లకట్టెటు బోదాడికీ! ఆ ఆవులిత్తా సచ్చిం జనం, ఆ యిసయం తలుసుకుంటేనే గుండె బేజారవుద్ది! - దిగండి దిగండి-దిగవేందే ఈరాం-పొద్దు బోయింది. ఎల్లొత్తాం బాబూ-బద్రవఁయ్యా-" అంటూ మడిసీమడుసులు యెవరు బలానా రయిందీ తెలవక తలికే సీకట్లో మల్లీ గెట్టుమీన సెట్టల్లోబడి, ఒచ్చిన యిగ్రహాలు ఒచ్చినట్టుగా ఎటువటు జారుకుండ్రై, తపతపమనుకుంటా.

"నాకు తెలవదే!" అనుకుండాడు కొండయ్య బద్దెల కట్టనే కరుసుకుంటా.

"దిగవేందిరా కొండయ్యా?" అన్నాడు శివయ్య, బల్లకట్టు కట్టేత్తా.

"జనం ఆవజాన సత్తే బొహు పెవాఁదవేఁ!" ఇసయం తూకం గుండటంతో కొండయను మైకం కమ్మింది.

"ఓరి కొండయ్యోవ్? ఇయ్యాల నూ బల్లదిగవేందిరా ఆకలై సత్తంటేనూ?"

"అది మునిగింది నిజవేఁనంట్రా?" బల్లకట్టు దిగాడు కొండయ్య, ఈరంగంలో దుష్టిబెవిఁసి నోడికిమల్లే.

"వారి పానీరా, ఎవురో సోంబేరెద వన్నాడంటా! బువ మూటేడ బెట్టా-

ఈడుందిగానీ, అమ్మియ్యా లేం జేసిందిరా బూలోకీ-నూదిన్నా వం(టా కొండయ్యా? ఓ (రావేరా, కడుపుగాలి సత్తుంటేనూ!"

"ఈడ సీకటి యిట్టుండదేరన్నా?"

"ఓ ర్నువుం(డా ఆడా-గోగాకు యిగురం(టా-వుచ్ వుచ్-కందా, రెల్లా, ముల్లా-వాస్దీనె-యీడ సాంబార్కరం వుండదరయ్యో కుయ్యోడా-రారా రారా, ఈడ కూకోరా-యీ దుత్తలో దేందిరా?"

"పెరుగుబువ కట్టిందిరా."

"అచ్చరేగానీ, పువాకు దెచ్చావం(టా?"

"అమ్మ సంపుద్దనీ-"

"ఓర్సన్నా సెదవా! అందుగ్గాదం(టా ని న్నంపలాటాడిచ్చేదీ?"

"అది గాదురా, తెలుత్తే సంపుద్దని రొండే ఏసుకొచ్చారా."

"మరి నానుత్తావేందిరా బుల్లోడా, మాట జార్నీకుండా! అవితే అయ్య నిన్నీడ పొందుకో మన్నాడం(టా?"

"అటనే పొందుకోమన్నాడు గాని - మనయ్య బొహు మంచోడు గదం(టా చివయ్యన్నా? మరే-ముంగలే-నన్ను కొండకు పంపిత్తాన్నాడుగా అయ్యా!"

"కొండేందిరా-కోటయ కొండం(టా?"

"యీరాయ్, సూరాయ్, బూసాయ్, నేనూ-మరేవోఁ-"

"వారి సాల్లేరా యిరగబొడిసేవోళ్ళు లేకా! ఏందమ్మా నూ ఎల్లి పగల్దీసేదాడా?"

"నీ కేవయ్యా మేం బోతే? అయ్య పంపిత్తాన్లా?"

"వారి పోరా, యీడ గెడెవు రేత్తా కూకుంటారూ!"

"మరి, అయ్య సెప్పలేదయ్యా నిన్నీడ బల్ల నడపమనీ?"

"ఎంత సెడ్డా పదా కదే పనెట్టా!"

"ఆఁ, అయ్యకు దెలుత్తేనా!"

"వారి పోరా నీ కొల్లు మా బల్చిందీ! నాకు మటు కుండదెట్టా?"

"నీ ముల్లుగ(ర నా కిత్తావం(టా?"

"నువేందిరా గోవాఁరికి మల్లే పొట్టుకుంటా! అల్చిచ్చాల్చిందే-ఏదీ, ముంగలా పువాకిటిచ్చి-బూదింట వఁయిందా-నీల్దాగుదాం దా!"

"ఈడ గోం(డకప్ప లుండవగందా-మరి ముల్లుగ(రీవం(టన్నా?"

"తా(్రా నువ్వా, యిదేందో తిరుగుడు గుంటేనూ! అయితే బూసాయి నిజం గొత్తాదం(్రా! బల్ కుశాల గుంటదే! యీడీ తెద్దేందంటా యవదానం మిగిలి పోతుంటే! కాత్తె పాకలో సాపుంది యిట దీసక రారా, ఈడ కూసేపు కూకుందాం.

"యాడా ఎల్తుర్లేంది ఎట్టయ్యా-"

"కంచెమెదు ఈడుత్తావం(్రా? ఏందో యీన కొండకెల్తాదంటా-" అంటా కాత్తెఎడంగా వుండ పాకలో కెల్లి ఆపీడ సీకట్లో దేవులాడి చాప బయటి కీడ్చు కుండాడు శివయ్య, ఎలికా బొలికా కాత్తె ఎలబిలెక్క ఎంట బడ్తావుంటే.

"దారా కొండయ్యా, ఈడ కూకుందాం. ఏది పువాకూ-నుప్పెట్టి దెచ్చావం(్రా?"

"చర్లె నయం, నీకాడ లేదెట్టా? యియ్యా లెట్టా గబ్బా?"

"ఇంద, కూత్తె నోట్లో ఏసుకో-ఎవురన్నా ఒత్తావుంటారుగా."

"ఏఁవొత్తారో! యీడ యంత సీకటి గుండదేం దబ్బా! ఈ మ(్రిసెట్టు మా మీనమీన కొచ్చుద్దేం! అయ్య ఈడ ఒంటిగా ఎట్టుంటాడబ్బా-అయితే ఆదెవుడో యిందా కనిపోయింది వుట్టిదేనం(్రా?"

"ఎవుడాడూ? ఆళ్ళా, మాలపిల్లిసంచూ! ఏందో కూశాళ్ళే, పానీరా."

"మొదులీడ జనం మునిగింది నిజవేఁనం(్రా?"

ఆ యవారం నే నోపాలి యిన్నాలే! ఎట్ట నంటావా? పిల్లా జల్లా, ఆడోరూ, ఓ నలబై పైసిల్కు ఆవులించి పానా లొదిలారంట! ఆల్లళ్ళో కాత్తె ఈత దెలిసుండ మొగోళ్ళు సందట్లో సల్లగా యా ఆడోళ్ళ మెల్లోవి అందిన కాడికి గుంజక పొయ్యారంట! మా పెద్ద జాతర్లేరా, యింటుంటే ఎటనో బోయింది పానం!"

"మరి మడుసు లావజాన సత్తే దెయ్యాలై ఆడే తిరుగుతా వుంటారంట నిజవేఁ నం(్రా!"

"ఇయ్యన్నీ సన్నాసిమాటల్లేరా! అయితే మటుకూ, ఈమద్దెనే ఓ తమాశ జరిగిందంట కొండయ్యా! ఓపానముండ మడిసేనంటా, రేఁత్రి నడిగెడ్డ బొహు తొందరపనిమీన ఈ గెట్టునే పోతావుండాడంటా! కాత్తె బాగా పొద్దుబోయిందంటలే. ఆ మడి సావజాన దొబుదొబ్బున పోతావుంటే- 'యిహి హి హిహిహీ-' అంటా గిలగిల ఎన కెవురో యికిలిచ్చినట్టయిందంట-మ రా మడిసి ఏ వాఁలోసిత్తా పోతావుండాడో - సెట్టుమీద గువ్వలు కావాఁలనుకుంటా కాత్తె లెక్క పొయ్యేతలికీ- 'బోటెక్కుతా వంటయ్యా" అనెవురో సెవుకాడ పుసపుస మన్నట్టయ్యా-అట్ట కాత్తె ఎనక్కి తిరిగి సూశాడంటా, బోటేవైఁ నా ఎనికీడ్తే ఒత్తుండ దేవోఁనీ- ఆ దెవురూ లేరు! యీయవారం ఎట్టాటిదైందీ గబాల్న మడిసికి తగిలేతలికీ-ఆవజాన నీలుగారి పొయ్యాడంటే నమ్మాల్చిందే-ఎంటనే కాలవలో

ఏందో పెల పెలమందంట– 'ఓయ్యో ఓమ్మో' అ నరుపులంట–"

"ఓ అన్నోవ్–చివయ్యన్నోవ్–" ఒనుకుతా శివయ్యను గబాల్న వాటేసుకుండాడు కొండయ్య.

"ఏందిరా–ఏందిరా కొండయ్యా–"

"ఆ ఎల్తు రేందిరా–"

"యాడ్రా?"

"ఆతలగెట్టు– సెట్టుదెగ్గిర–దెయ్యం–కొరివిదెయ్యం–"

"తన్నంండ్రా ఎదవనూ–ఆ దేం లేందే?"

"అదేంరా–అదిగో–ఏందో–కదులాడ్తుండది–ఆడ్తుండది!"

"యాడ్రా–ఎవురామడ్చీ? ఓరామడ్చులూ?" అ నరిశాడు శివయ్య.

"మాది తుమ్మలగుంట, సింతపల్లి పోతుండాం లేవయ్యోవ్! బల్లకట్టు మడిసి వెట్టా?" అంటా సిన్నలాందా రాడిచ్చుకుంటా దచ్చినంగా ఎల్తుండా రెవరో మడుసులు, అటు దిగువ తుమ్మలగుంట నుంచి కాలవగెట్టుమీద బాటకొత్తా.

"ఆఁ మేవేఁలే, ఏవూ రెల్తుండారనీ–వూరకనేలే."

"ఆళ్ళు మడుసులే నంట్రా!"

"తొక్కంండ్రా ఎదవనూ! పానం బోతే అడలు బుట్టీ! యిట్ట సెవఁట కారుద్దేరా నీ ఒల్లో–ఓ రదురుపచ్చీ!" అనో సరుపు సరిచాడు శివయ్య, కొండయ్య ఈపుమీన బలంగా.

"అయ్యో సత్తిన్నా చివయ్యా! యిందుకేనయ్యా తోడు పొందుకోనురామంది? ఇంకీరేత్రి కీడుంటే పానం ఆవులియదంటా! నే ఇంటికి బోతా!"

"మెడిరుగుద్ది!...... ఏందో కొండకు బోతాడం టీ మొగోడు!"

"వూఁ ఎల్ల కీడ కూకుంటారు! అయ్య పంపిత్తాన్లా? నా బజన్చెక్క లేడ బెట్టానబ్బా–ఏందన్నా ఆడేందో యినిపిత్తుండీ–ఏందో అరుత్తుందైర బాబో"

"ఓహొఁ–ఓహో– ఓహొఁబిహీ–ఒహో ఓహోఁబిహీ–" అంటూ దూరాన యినొచ్చింది ఏందో బజనకు మల్లే.

"సంపుతా ఎదవా అరిశావంటే–యాడ్డో మీనాకు మల్లే వుండదే–"

"వుఁఒహొఁ– వుఁఒహొఁబిహీ ఒహోఁ– హోల్చాయ్–ఎఏఁ ఆఁ ఎఏఁ–"

"ఉప్పుడంట్రా యాడన్నా మీనా లొచ్చేదీ! నాకు దెల్చులేరా, అయి మీనాలు

మోసుకొత్తయ్యంటా! వామ్మో, ఓయ్యో - నేబతకన్రా చివయ్యన్నోవ్"

"ఎహె గెట్టిగా అరవమాకా! తాల్రా ఎవురో మీనా ఎక్కొల్తుండట్టుందీ-ఒరె యాడవకురా కొండయనాయనా! - వుప్పుడు నే నేంచెయ్యాలబ్బా-ఒల్లిట్ట దిగజారుద్దేందీ-పున్నానకి అయి కాదు గందా-కొండయ్యా? ఒరేయ్-యాడికిరా ఎల్తుండావూ-ఓరి కొండయ్యోవ్-ఆడ నిలబడ్రా ఒత్తుండానూ-లగెయిమాకురా-"

"వామ్మో ఒత్తుండయిరో-" గెట్టుదిగి దొంకనబడి ఒల్లు తెలవకండా లగెత్తుండాదు కొండయ్య. "ఒహోఁ బిహీ, హోఁ ఒహోఁబిహి-హోల్చాయ్-"

"ఓరి కొండయ్యోవ్-ఓరి కొండయ్యోవ్-" కొండయ్యెంటే లగెత్తుండాడు శివయ్య గాబరా ఎదుర్రొమ్ములకు తంతావుంటే.

"ఓబల్లకట్టాయినోవ్-ఓ ఎవురయ్యోవ్ లగెత్తేదీ-" అంటా ఎనక గెట్టుమీన కేకల్లెగిసినై.

"ఓరి కొండయ్యోవ్- నన్ను సంపుతండయిరా-లగెయి, లగెయి-" నరాలు సల్లొదుల్తుండయి శివయ్యకు.

"ఓ ఎవరయ్యోవ్-నిలబడూ, నిలబడూ-" ఎనక లగెత్తుతుండారెవరో.

"సచ్చాన్రా చివయ్యన్నా-"

"లగెయి లగెయిరా-కొండయ్య-వాయ్యో-" కాల్జారి, దిమ్మదిరిగి బొక్కబోర్లా బూమ్మీన పడుతుండ కొండయమీనగా పల్టీలేత్తా సుట్టసుట్టగా పడిపొయ్యాడు శివయ్య. దుమ్ములెగుపుతా.

ఎనికీ డ్తే దబాదబా అంగలేసుకుంటా, ఎగశాస దిగశాస బుసలిడుత్తావుంటే, ట్రైనుబండికి మేకు దిగేసినట్టు పెడీల్మ నాగిపోయిం దాయిగ్రం, బూమ్మీన సాపసుట్టగా పడుండ కొండయ్య శివయ్యల కెల్లి మెరుత్తుండ కల్లతో యింతగా సూత్తా.

"ఓ ఏవిఁయ్యోవ్? ఈ పిల్లలు బంగారంగానూ, యాడో దడుసుకుండట్టుందే-అరెరెరెరే, ఈ కోటయ్య పిల్ల ల్లేవిఁటికి తోలాడబ్బాఁ... ఓ ఏవిఁయ్యోవ్-నూ చివయ్యవు గాదంటయ్యా? ఓయి మీ పిల్లోళ్ళు సల్లగుండా! యిదేందియ్యా అట లగెత్తుకొచ్చి పడిపొయ్యారు?"

"నన్ను సంపమాకే తల్లా, నే నేం ఎరగనే-" అంటా లెగిసిన మద్దెలోనే ఒనికిపొయ్యాడు శివయ్య.

"ఈ పిల్లోణ్ణి దొంగల్దోలా! నే సాకలి గురవాయిని బాబూ- యీ యవారవేందంటా!"

"ఆఁ అయ్యట్టనే అంటయి లే-నూ ఎటుగా ఒచ్చా?"

"ఎహె తాలూ-పిల్లో డావజాన పడుంటే-అరెరెరెరే, దిమ్మర బొయ్యాడు పిల్లోడు కాత్తా-యిటు రావియ్యా నీ చివయ్య దొంగల్దోలా-యింకా నయం నే మీనా ఎంట పోకుండా యిటొచ్చా గాబట్టి-"

"కొండయ్యా-"

"సంపుతుండయిర చివయ్యన్నోవ్-"

* * *

ఆ దెబ్బదెబ్బా అయిదార్దీనా ల్దాటి శివరేత్రి పొద్దుట కనంగా గానీ కొండయ కల్లు నికరవైఁన సూపుకు రాలా.

"అరఅరా, తొయిరేందిరా పెబనూ-" గబాల్న తాడేసి లాగినట్టు మంచం మీన లేసి కూకుండాడు కొండయ్య బిత్తరబోతా.

"నే ఆదిలచ్చి- పానం దీశావుగదంట్రా కొండయ్యా! ఎన్ని పెబలొచ్చినయిరా కోటయకొండకూ?" అనింది ఆదిలచ్చి, కొండయను యింతగాసూత్తా.

"యిదేందీ-చివయ్యన్నా?"

"చివయ్య కొండెకెల్లాడుగా, కోటయమావఁకు కాత్తె కుశాలగుంటే!"

"ఆఁ, యిూఁ-మాయ్యతో సెబతా నుండు-ఓ అమ్మోవ్!"

"యియ్యాల చివరేత్రి, యింకేం బోతాకొండకూ! మనూరి రతానికి సూన్కో ఎట్టాటి రంగురంగులగుడ్డ లేశారో-"

"మొదు లాడెందు కెల్లాడు కొండకూ-?"

"గొబ్బిరికాయ కొట్టిరమ్మని పంపీలా కోటయమావాఁ నీబజన్సెక్క లెత్తి కెల్లాడ్రా చివయ్యా!"

"ఆఁ యిూఁ,-ఓ అమ్మోవ్-"

"యిూరాయాళ్ళీడే వుండాట్రా కొండయ్యా! తెల్లారనక తలికే రంకుట్రాటం ఎక్కి కూకుండాట్రా!"

"ఆఁ!"

"ఓ చాయిబే, ఎలుగ్గొడ్డును తెత్తేనూ, సూరాయి దాని కెనకమాల కెల్లీ పుల్లతో పొడిసేతలికీ-"

"అట సెప్పవేందే నా కొత్తకోకల బుల్లా-యియ్యాల ఎట్టుండా వుంటది, పదవేందే ఎటో సూత్తావూ!"